సద్దుల బతుకమ్మ సందడిగను

ఆట వెలదులు

గోపురముగ గూర్చె గోరింట తంగేడు,
పట్టుకుచ్చు,గునుగు ,బంతి చేర్చి
పూలపర్వదినము పూబోడులందరు
సద్దులబతుకమ్మ సందడిగను

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు
----------------------

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్ఛార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్ఛార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్ఛార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 173 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 30-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00



# మోగిన స్థానిక ఎన్నికల నగారా

**బిసి రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లీయర్**

- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు
- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని



హైదరాబాద్,సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

-మిగతా 2 లో









## ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి ట్రంప్ షాక్..

- ఇకపై సినిమాలపై 100శాతం సుంకాలు..!

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. దాంతో భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం పడనున్నది. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై సుంకాలు అమలు చేయనున్నట్లు హెచ్చరించారు. వందశాతం సుంకాలను విధించనున్నట్లు ప్రకటించారు. విదేశీ సినిమాలపై వందశాతం సుంకాలు అమలుకానున్నాయి. 'మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని అమెరికా నుంచి.. ఇతర దేశాలను ఓ శిశువు నుంచి మిఠాయిని తొలగించినట్లుగా దొంగిలించాయని ఆయన ఆరోపించారు. బలహీనమైన, అసమర్థ గవర్నర్‌తో ఉన్న కాలిఫోర్నియా ముఖ్యంగా తీవ్రంగా దెబ్బతింది అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఈ దీర్ఘకాల, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించడానికి తాను అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100శాతం సుంకం విధించనున్నట్లు పేర్కొన్నారు. విదేశీ సినిమాలతో అమెరికన్ సినిమా పరిశ్రమకు 'జాతీయ ముప్పు'గా

-మిగతా 2 లో

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

**సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ**

- ప్రభుత్వంపై బీఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డీప్యూటి సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)

బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు,

-మిగతా 2 లో



## గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

- 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు
- ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు
- ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరు

హైదరాబాద్,సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)

హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్

-మిగతా 2 లో

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారు
- రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగింది
- పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారు
- బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు



హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి

-మిగతా 2 లో



## లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు షాక్..

- ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన కెనడా..!

న్యూఢిల్లీ

కెనడా ప్రభుత్వం బిష్ణోయ్ గ్యాంగ్‌కు షాక్ ఇచ్చింది. బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ మేరకు కెనడా ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఒక నిర్దిష్ట సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని.. బెదిరింపులకు బెదిరింపు వాతావరణాన్ని సృష్టించే.. హింస, ఉగ్రవాద చర్యలకు కెనడాలో చోటు లేదని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు పబ్లిక్ సేఫ్టీ మినిస్టర్ గ్యారీ ఆనంద్ సంగారి కెనడా ప్రభుత్వం బిష్ణోయ్ గ్యాంగ్‌ను క్రిమినల్ కోడ్ కింద ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చిందని ప్రకటించారు. కెనడాలోని ప్రతి వ్యక్తికి వారి ఇంట్లో, సమాజంలో సురక్షితంగా ఉండే హక్కు ఉందని.. బిష్ణోయ్ గ్యాంగ్ భయం, హింస ద్వారా కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించారు. ఈ ముఠాను ఉగ్రవాద జాబితాలో ఉంచడం వల్ల వారి నేరాలను అరికట్టడానికి, సమాజంలో భద్రతను నిర్ధారించడానికి

-మిగతా 2 లో



## పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పీవోకేలో నిరసనలు..

- మౌలిక సంస్కరణలు కోరుతూ అవామీ యాక్షన్ కమిటీ నిరసనలకు పిలుపు
- ఇంటర్నెట్ సేవలు బంద్

న్యూఢిల్లీ

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. పీవోకేలో ప్రధాని షెహబాబ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మౌలిక సంస్కరణలు కోరుతూ అవామీ యాక్షన్ కమిటీ నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు.షటర్-డౌన్.. వీల్-జామ్' పేరుతో అవామీ యాక్షన్ కమిటీ పీవోకేలో సమ్మెకు పిలుపునిచ్చింది. ?వేల సంఖ్యలో ప్రజలు నిరసనల్లో పాల్గొన్నారు

-మిగతా 2 లో

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

**ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్**

- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

-మిగతా 2 లో

## నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

- రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,

హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు.ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ. 14, మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం

-మిగతా 2 లో

# ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి ట్రంప్ షాక్..

(మొదటి తరువాయి)

ట్రంప్ భావిస్తూ ట్రంప్ మే ఇలాంటి ప్రకటన చేశారు.ఇదిలా ఉండగా.. గతంలో ట్రంప్ అమెరికాలో షూటింగ్ జరుపుకోని సినిమాలపై ఏకంగా వందశాతం సుంకాలు విధించనున్నట్లు గతంలో ప్రకటించారు. పలువురు నిర్మాతలతో హాలీవుడ్ నష్టపోతుందన్న ట్రంప్ విదేశాల్లో చిత్రీకరణ జరిపి.. అమెరికాలో రిలీజ్ అయ్యే చిత్రాలపై వెంటనే 100 శాతం సుంకాలను విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కు ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చలన చిత్ర పరిశ్రమను పునరుద్ధించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సమయంలో ట్రంప్ ప్రకటించారు. అయితే, చాలా దేశాలు అమెరికన్ స్టూడియోలు, చిత్రనిర్మాతలను ఆకర్షించేందుకు ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. ఇది అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతకు ముప్పు కలిగించడమేనని ట్రంప్ అన్నారు. అమెరికన్ సినిమా ఇండస్ట్రీ చాలా వేగంగా తగ్గుతోందని.. మళ్లీ అమెరికా గడ్డపై సినిమాల షూటింగ్ జరగాల్సిన రోజులు రావాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఇటీవల కాలంలో సినిమా, టెలివిజన్ నిర్మాణం హాలీవుడ్ నుంచి యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలకు తరలిపోతున్నాయి. ఆయా దేశాలు పన్ను ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. దాంతో ఆయా దేశాలకు సినిమా రంగం తరలిపోతున్నది. దాంతో షూటింగ్ ఖర్చు తగ్గుతుంది. కొన్ని సినిమాలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరుగుతుంటాయి. ఈ క్రమంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద చిత్ర మార్కెట్ చైనాకు ఉంది. ఇదిలా ఉండగా.. అమెరికాలో భారతీయ సినిమాలు పెద్ద సంఖ్యలో విడుదలవుతుంటాయి. తెలుగు సినిమాలు సైతం విడుదలయ్యే విషయం తెలిసిందే. ట్రంప్ నిర్ణయంతో తెలుగు సినిమా ఇండస్ట్రీపై సైతం ప్రభావం పడే అవకాశం ఉంది. అక్కడ సినిమా విడుదల చేయాలంటే ఇకపై వందశాతం పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా.. ఇటీవల ట్రంప్ భారత ఫార్మా ఉత్పత్తులపై అక్టోబర్ ఒకటి నుంచి వందశాతం శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో తయారయ్యే ఫార్మా ఉత్పత్తులకు మాత్రం సుంకాలు ఉండబోవని స్పష్టం చేశారు. అయితే, ప్రతి సంవత్సరం భారత్ నుంచి అమెరికాకు 10 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి జరుగుతాయి. ఫార్మాతో భారీ ట్రక్కులు, కిచెన్ క్యాబినెట్, బాత్రూమ్ వానిటీలతో పాటు పలు వస్తువులపై 50శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.

# గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

(మొదటి తరువాయి)

మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు.

# స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

(మొదటి తరువాయి)

కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పీవోకేలో నిరసనలు..

(మొదటి తరువాయి)

ఈ మేరకు పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ ఏఏసీ పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచింది. తమ ఆందోళనలు ఏ సంస్థకూ వ్యతిరేకం కాదని ఏఏసీ కీలక నాయకుడు షౌకత్ నవాజ్ మీర్ అన్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు హక్కులను అందించడం ప్రభుత్వం బాధ్యత అని అన్నారు.పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. 'మా హక్కులు మాకు కల్పిస్తారా.. ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కొంటారా..?' అంటూ హెచ్చరించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే నిరసనలను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించింది. ఈ నిరసనలతో పాక్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పీవోకేలో పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించింది. ఆందోళనల నేపథ్యంలో పీవీకే ఆదివారం అర్ధరాత్రి నుంచి ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. చెక్ పోస్టులు, ప్రధాన ప్రాంతాల్లో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు.

# నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

(మొదటి తరువాయి)

తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19 ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సోలార్ ఎ÷-లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల యజమానులుగా చేసే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్యను 16 నుంచి 65 వరకు మార్చి, సున్నా వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా.. హైదరాబాద్‌లో పనిచేసే వారికి అక్కడే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని.. కొల్లూరులో ఇళ్లు నిర్మించి ఇవ్వడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ.. ఇందిరా క్యాంటీన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి తరువాయి)

తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31

గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4

గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

(మొదటి తరువాయి)

మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు



గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు షాక్..

(మొదటి తరువాయి)

సమర్థవంతమైన అవకాశం ఉంటుంది. క్రిమినల్ కోడ్ కింద కెనడాలో ప్రస్తుతం మొత్తం 88 ఉగ్రవాద సంస్థలు జాబితా అయ్యాయి.క్రిమినల్ కోడ్ ప్రకారం.. కెనడాలోని బిష్ణోయ్ ముఠాల ఆస్తులు, వాహనాలు, డబ్బును స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. లేదంటే స్తంభింపజేసే ఛాన్స్ ఉంది. ఈ ముఠాలపై చర్యలు తీసుకోవడానికి చట్టబద్ధ సంస్థలకు అధికారం లభిస్తుంది. కెనడా. విదేశాల్లో ఎవరైనా ఉగ్రవాద సంస్థ ఆస్తులతో సంబంధం కలిగి ఉండడం చట్టవిరుద్ధం. కెనడాలోకి ప్రవేశం కల్పించేందుకు.. లేదంటే తిరస్కరించేందుకు ఇమ్మిగ్రేషన్, సరిహద్దు అధికారులు



కూడా ఈ జాబితాను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. కెనడియన్ ప్రభుత్వం ప్రకారం.. బిష్ణోయ్ గ్యాంగ్ చాలా ప్రాంతాల్లో చురుగ్గా ఉంది. హత్య, కాల్పులకు గ్యాంగ్ పాల్పడుతున్నది. దోపిడీ, బెదిరింపులతో భయానక పరిస్థితులు సృష్టిస్తున్నట్లుగా ప్రభుత్వం పేర్కొంది. ప్రముఖులు, వ్యాపారులతో పాటు పలువురిని లక్ష్యంగా చేసుకొని ఆయా సమాజాల్లో అభద్రతా వాతావరణాన్ని సృష్టిస్తున్నట్లు ఆరోపించింది. బిష్ణోయ్ ముఠాను ఉగ్రవాద జాబితాలో చేర్చడం వల్ల కెనడియన్ భద్రత, నిఘా, ఆయా విభాగాలు నేరాలను ఎదుర్కొనేందుకు అవకాశంతో పాటు భద్రతంగా ఉంటారని తెలిపింది.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

**2025 సెప్టెంబర్ 30, మంగళవారం తెలుగు పంచాంగం**




మాసం - పక్షం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం

**తిథి**
అష్టమి: Sep 29 4:32 PM Sep 30 6:06 PM
నవమి: Sep 30 6:06 PM Oct 01 7:01 PM

**నక్షత్రం**
మూల: Sep 29 3:54 AM Sep 30 6:17 AM
పూర్వాషాఢ: Sep 30 6:17 AM Oct 01 8:06 PM

**శుభ సమయాలు**
అమృతకాలం: 2:56 AM - 4:39 AM
అభిజిత్ ముహూర్తం: 11:42 AM - 12:29 PM

**అశుభ సమయాలు**
రాహుకాలం: 3:04 PM - 4:33 PM
యమగండం: 9:07 AM - 10:36 AM
వర్జ్యం: 4:37 PM - 6:20 PM
గులికా: 12:06PM - 1:35 PM

## దుర్గామాతకు మాజీ సర్పంచ్ ప్రత్యేక పూజలు



**ఆమనగల్లు, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం కట్టపై ఉన్న కట్ట మైసమ్మ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అర్చనలు చేసి, ఆలయ అధ్యక్షుడు మొక్తాల బాలమణి వెంకటయ్య ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో సత్కరించారు. తీర్థ ప్రసాదాలు అందించారు.అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కూడా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ వార్డు సభ్యులు ఎర్రవోలు రాజు, కండె భాస్కర్, మల్లేష్ నాయక్, శ్రీను నాయక్, గంజి వెంకటేష్, కొబ్బరి బొందాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల కూల్చివేత బాధితులకు న్యాయం చేయాలి: సిపిఐ



**గాజులరామారం, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెం. 307లో ప్రభుత్వ భూములపై నివసిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజల గుడిసెలను హైడ్రా అధికారులు ఇటీవల కూల్చివేయడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు .గత ప్రభుత్వ హయాంలో అధికారుల సహకారంతో ప్రజలు తక్కువ ఖర్చుతో ఇంటి స్థలాలు పొందారని, ఇప్పుడు అక్రమ నిర్మాణాలంటూ కూల్చడం అన్యాయమని పేర్కొన్నారు.బాధితులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు లేదా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు వి. శ్రీనివాస్, ఇమామ్, వంశీలు పాల్గొన్నారు.

### బతుకమ్మ పేర్చిన ఆవోపా కోశాధికారి కట్కూరి చంద్రశేఖర్



**కరీంనగర్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్‌లో తెలంగాణ ఆడపడుచుల అతి పెద్ద పండుగ సద్దుల బతుకమ్మను ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోపా) కోశాధికారి కట్కూరి చంద్రశేఖర్ భక్తిశ్రద్ధలతో పేర్చారు. పూలతో అలంకరించిన బతుకమ్మను సమర్పిస్తూ, స్థానిక సాంస్కృతిక సంప్రదాయాలకు అద్దం పడేలా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “తెలంగాణలో గతంలో మగవారు బతుకమ్మ పేర్చేవారు, ఆడబిడ్డలు బతుకమ్మ ఆడేవారు. అలాంటి సంప్రదాయబద్ధమైన బతుకమ్మను నేను పేర్చడం నా అదృష్టంగా భావిస్తున్నాను” అని తెలిపారు.

# నవరాత్రుల్లో సరస్వతీ అలంకారం





**ఎలిగేడు, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. భవాని దీక్ష పరులు మహిళలు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని 108 రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. పూజారి గరిమెళ్ళ మురళి వేదమంత్రోచ్చారణతో భక్తుల అభీష్టాలు నెరవేరాలని పూజ చేశారు.మూలా నక్షత్రం పూజలో సరస్వతి అలంకారం విశిష్టతపై పండితులు భక్తులకు వివరించారు.విద్యార్థులు, విద్యాభ్యాస జీవితంలో ఉన్నవారు ప్రత్యేకంగా ఈ దర్శనాన్ని స్వీకరిస్తారు, ఎందుకంటే సరస్వతీ అమ్మవారి కటాక్షం వల్ల బుద్ధి, జ్ఞానం, ప్రతిభ కలుగుతాయి అనే విశ్వాస ఉంది అందులో భాగంగానే ఆ కాలనీలోనే విద్యార్థులు పిల్లలు పాఠ్యపుస్తకాలు తీసుకొని సరస్వతి అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారు కృపకు ప్రాత్రులయ్యారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

డిప్యూటీ తహసిల్దార్ గిరి



**ఎలిగేడు, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసిల్దార్ గిరి అన్నారు. మండలంలోని రాములపల్లి గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజంలో సమానత్వం స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో హాజరైన అధికారులు ఆర్ ఐ. చంద్రశేఖర్, ఏఎస్ఐ .శ్రీనివాస్, జిపిఓ. షఫీ, అంబేద్కర్ సొసైటీ అధ్యక్షులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దూలికట్టలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ



**ఎలిగేడు, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని దూళికట్ట గ్రామంలో సోమవారం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ఆవిర్భవ వేడుకల సందర్భంగా జిల్లా గ్రామ వికాష్ ప్రముఖ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయదశమి పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులలో ఐక్యతను పెంచేందుకు పంచ పరివర్తన పేరుతో ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు. 1925 సంవత్సరం దసరా రోజున ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశ వ్యాప్తంగా విస్తృత శాఖలతో దేశభక్తి పూరిత హిందుత్వ సంస్థలతో ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తుందని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో ఉప మండల ప్రముఖ్ చిమ్ముల భూమేష్.. భూసారపు విజయ్ కుమార్, శ్రీధర్ ,బాబు, పులి తిరుపతి గౌడ్, ఓమేష్, శ్రీనివాస్ రెడ్డి ,బత్తిని శ్రీనివాస్ గౌడ్ మెండ సాగర్ యాదవ్ ,పూదరి రాము గౌడ్, ఎల్లయ్య గౌడ్ తిలక్ గౌడ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధ దంపతులకు ఇల్లు నిర్మించిన చందు నాయక్





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సామాగాని తండాకు చెందిన నిరుపేద వృద్ధ దంపతులు కేతావత్ రాములు -కమిలి గార్లకు కాంగ్రెస్ నాయకుడు దీరావత్ చందు నాయక్ తన సొంత ఖర్చుతో ఇల్లు నిర్మించి అందించారు. గతంలో అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో రోడ్డున పడిన వారికి అండగా నిలిచిన చందు నాయక్ సేవా కార్యక్రమం ప్రశంసనీయం. గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి వృద్ధ దంపతులను ఇంట్లోకి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ “నేటి యువత చందు నాయక్ లాంటి సేవా మనోభావం కలిగిన యువకులను ఆదర్శంగా తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి నాయకులు ఉండటం గర్వకారణం” అని అన్నారు. చందు నాయక్ గతంలో రైతుల కోసం రోడ్డు, బోర్ ఏర్పాటు వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి సామాగాని తండా ప్రజలకు అండగా నిలిచారని ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమంలో గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆమనగల్లు లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట



**ఆమనగల్లు, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లయన్స్ క్లబ్ జిల్లా 320 ఏ ఆధ్వర్యంలో లక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన డిస్టిక్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆమనగల్లు లయన్స్ క్లబ్‌కు పలు అవార్డులు లభించాయి. గ్రామీణ ప్రాంతాల్లోని 92 క్లబ్బులలో అత్యుత్తమ క్లబ్‌గా నిలిచిందని క్లబ్ పిఆర్ఓ ఎం.ఏ. పాషా తెలిపారు.2024 -25 సంవత్సరంలో అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి నేతృత్వంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఉత్తమ అధ్యక్షునిగా అవార్డు దక్కింది.డా. వి. దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ శిబిరాలకు, జి. చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మీల్స్ అండ్ మిల్స్ కార్యక్రమానికి, ఎం.జె.ఎఫ్ అవార్డు, సభ్యత్వ నమోదు, పర్మినెంట్ ప్రాజెక్టులు, బెస్ట్ లీయో క్లబ్ అవార్డులు లభించాయి.ఈ సందర్భంగా క్లబ్ మాజీ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గవర్నర్ డా. జి. మహేందర్ కుమార్ రెడ్డి, మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్ కుమార్, వైస్ గవర్నర్లు సురేష్ జగ్నని, శశికాంత్, మాజీ గవర్నర్ జి. చెన్నకేశవరెడ్డి, జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, గుజ్జరి నరసింహ, కండె సత్యం, మిట్టపల్లి అంజయ్య, సంపతి జనార్దన్ రెడ్డి, పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన మహాదానం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు బాలాజీ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో వర్తాల బస్టాండ్ ఆవరణలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఆర్. సునీల్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ గవర్నర్ జి. చెన్నకేశవరెడ్డి ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు కె. గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ “నిరుపేదలకు సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఆమనగల్లు లయన్స్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలుస్తోంది. ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు.ఈ అన్నదాన శిబిరంలో 450 మందికి భోజనం అందించామని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.
కార్యక్రమంలో గంపశ్రీను, పిప్పల్ల వెంకటేష్, చేగురి వెంకటేష్, రాజేందర్, బిచ్య నాయక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటికీ మరువని మహనీయుడు వెంగళ హనుమయ్య








**-నీతి నిజాయితీ నిబద్ధతకు నిదర్శనం ఆయన పాలన**
**-గర్వాన్ని దరి చేరని అతి సామాన్యుడు**
**-ఎలిగేడు జూలపల్లి మండలాల్లో చెరగని జ్ఞాపకం**
**-నేడు 16వ వర్ధంతి .**

**ఎలిగేడు, సెప్టెంబర్ 29( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎలిగేడు, జూలపల్లి రెండు మండలాల్లో పారదర్శకంగా ప్రజా సేవ చేసిన వెంగళ హనుమయ్య ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి చిరస్మరణీయుడిగా మహానుభావునిగా నేటికీ ప్రజలు ఆయనను కీర్తిస్తున్నారు. 1959 అక్టోబర్ 2 న పంచాయతీల వ్యవస్థ స్థాపించిన నాటి నుండి మూడు దశాబ్దాలుగా ఓటమెరుగని ధీరుడిగా ఎలిగేడు గ్రామ సర్పంచిగా ఆయన ప్రజాసేవ చేశాడు. ఎలిగేడు గ్రామానికి పరిమితం కాకుండా ఉమ్మడి మండలం గా ఉన్నటువంటి జూలపల్లి ఎంపీపీగా గెలుపొంది ఆయన సేవా భావాన్ని విస్తృత పరిచి సుమారు 20 గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి ఆయన దగ్గరయ్యారు. నేడు వెంగల హనుమయ్య 16వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను తలుచుకుంటూ రెండు మండలాల ప్రజల కోసం ప్రత్యేక కథనం.స్వతంత్ర సమరయోధుడిగా పోరాటం చేసి దేశ ప్రజలు స్వతంత్ర స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవడంలో తన వంతు గళన్ని వినిపిస్తూ ఆనాడు పీడిత ప్రజల పక్షాన ఆయన చూపిన పోరాట తెగువను ఇప్పటికీ పలు గ్రామాల్లోని ఆనాటి తరానికి చెందిన వారు గుర్తు చేస్తూనే ఉంటారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి 32 సంవత్సరాల పాటు ఎలిగేడు గ్రామ సర్పంచ్ గా ఈ గ్రామ ప్రజలు ఆయనని ఎన్నుకున్నారు. కరీంనగర్ మాజీ ఎంపీ చుక్కరావు విధేయుడుగా మంచి పేరు సంపాదించుకున్న ఆయన గ్రామంలో ప్రజల అవసరాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. తన ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఇంటింటికి నల్ల కనెక్షన్ కరెంటు టెలిఫోన్ ఎక్స్చేంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వంటి కార్యాలయాల ఏర్పాటులో ఆయన తన మార్కును చూపించారు. ఎలిగేడుకు అతి సమీపంలో ఉన్న సుల్తానాబాద్ తాలూకాలో లేనటువంటి సౌకర్యాలను తన గ్రామ ప్రజల కోసం ఆయన ఏర్పాటు చేశారు. గర్వాన్ని దరిచేరనివ్వలేదు ఎన్నో పదవులు అధిరోహించినప్పటికీ ఆయన ఏమాత్రం గర్వాన్ని అహంకారాన్ని దరిచేరనివ్వలేదు. మండల పరిధిలో అత్యున్నత ఎంపీపీ స్థాయి పదవి చేపట్టినప్పటికీ ప్రజలతో మమేకమై అభివృద్ధిని పరుగులు ఆయన పరుగులు పెట్టించారు. 37 సంవత్సరాల పాటు నిర్విరామంగా సర్పంచ్ గా ఎంపీపీగా ప్రజా సేవ చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఎలాంటి తారతమ్యాలు లేకుండా సమానత్వ భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వ్యక్తిగా ఈ ప్రాంతంలో చిరకాలం గుర్తుండే నాయకుడిగా ఆయన పేరుగాంచారు. నిజాయితీ నిబద్ధతకు మారుపేరు ఆయన పాలనలో పారదర్శకత ఎక్కడ లోపించకుండా ఎంతో నిజాయితీతో నిబద్ధతతో ప్రజల అవసరాలను తీరుస్తూనే గ్రామాన్ని అభివృద్ధి చేశారు. పరిపాలనలో ఆయన చూపిస్తున్న చాతుర్యాన్ని అభివృద్ధిని విశ్వసించిన జూలపల్లి మండల ప్రజలు ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఆనాటి ప్రభుత్వాల సహకారంతో తన మండల పరిధిలో సంక్షేమ ఫలాలు పల్లె పల్లెనా గడపగడపన చేరెందుకు ఎంతో కృషి చేసి ప్రజల మన్ననలు పొందారు. ప్రభుత్వం అందించిన నిధులను సద్వినియోగం చేస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారు. ఆయన సమయంలో జరిగిన అభివృద్ధి పనులు నేటికీ ఈ రెండు మండలాల్లో దర్శనమిస్తూనే ఉన్నాయి. అందుకే ఆనాటికి ఈనాటికి ఈ ప్రాంత ప్రజలు ఆయనను మరువలేక పోతున్నారు. ప్రజా సమస్యలను తీర్చేందుకు అలుపెరుగని బాటసారిగా నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రభుత్వ పెద్దల దృష్టికి సమస్యలను తీర్చేవారు. అందుకే నేటికీ ఈ రెండు మండలాల్లో స్వర్గీయ వెంగళ హనుమయ్య జయంతి వర్ధంతి సందర్భంగా స్మరించుకోవడం జరుగుతుంది. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా మండల ప్రజలతో పాటు నీలగిరి ఎక్స్ ప్రెస్ పత్రికా సంస్థ ఘన నివాళు లర్పిస్తుంది.

# సీఎం సహాయనిది పేదలకు వరం

**కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**
**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి**



**మంచాల, సెప్టెంబర్ 29( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి అన్నారు . సోమవారం మంచాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్ ,ఎడమ నరేందర్ రెడ్డి ,జెనిగ వెంకటేష్ యాదవ్, పెర్క మూర్తి ,మోహన్ నాయక్, రాందాస్ నాయక్, గుడిమల్ల చంద్రయ్య ,మార సురేష్, పాండాల యాదయ్య గౌడ్, చేతాళ్ళ సతీష్ ,యశమోని శేఖర్, మంతని శివ యాదవ్ ,పాండాల శ్రీనివాస్, మొగిలి మహేష్, మంతని పరమేష్, కొర్ర రాజ్ కుమార్, శ్రీను నాయక్, లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరికొత్తపల్లి ఎంపీటీసీ బరిలో హనుమాన్ రాథోడ్



**మాడుగుల, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల మండలంలోని గిరికొత్తపల్లి ఎంపీటీసీ స్థానానికి మాజీ సర్పంచ్ నర్సంపల్లి హనుమాన్ రాథోడ్ బరిలోకి దిగుతున్నట్టు ప్రకటించారు.
ప్రజలతో మమేకమై, విపత్కర పరిస్థితుల్లో సేవలందించిన వ్యక్తిగా ఆయనకు మండలంలో విశేష పట్టు ఉంది. కరోనా కాలంలో మెడికల్ కిట్లు, అత్యవసర మందులు పంపిణీ చేసి అనేకమంది ప్రాణాలు కాపాడిన హనుమాన్ రాథోడ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్ అనుచరుడిగా ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు.గ్రామాల్లో ఆపద వచ్చినప్పుడు ముందుండే వ్యక్తిగా, మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ సేవలందిస్తున్నారు.
రాజకీయ అనుభవం, ప్రజల నాడి తెలుసుకున్న నేతగా గిరికొత్తపల్లి ఎంపీటీసీ స్థానం అన్ రిజర్వ్ కావడంతో ఈసారి బరిలోకి దిగుతున్నట్టు తెలిపారు.

# బాధితులకు న్యాయం చేయాలి: సిపిఐ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



గాజులరామారం సర్వే నెం. 307లో ప్రభుత్వ భూములపై నివసిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజల గుడిసెలను ఇటీవల హైడ్రా అధికారులు కూల్చివేయడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో అధికారుల సహకారంతో ప్రజలు తక్కువ ఖర్చుతో ఇంటి స్థలాలు పొందారని, ఇప్పుడు అక్రమ నిర్మాణాలంటూ కూల్చడం అన్యాయమని పేర్కొన్నారు.బాధితులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు లేదా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు వి. శ్రీనివాస్, ఇమామ్, వంశీలు పాల్గొన్నారు.

# దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు చేసిన క్యామ మల్లేష్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండలం చర్ల పటేల్ గూడ గ్రామంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాతను భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ దర్శించుకొని ప్రత్యేక పూజ నిర్వహించారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుమన్ మాదిగ పోటీ



**జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గంధం సుమన్ మాదిగ పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. దళిత ఓటర్లు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో దళిత బహుజనుల రాజ్యాధికారానికి జెండా ఎగరబెట్టే లక్ష్యంతో ముందుకు వస్తున్నట్లు తెలిపారు. చెక్ పోస్ట్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం కృషి చేస్తామని, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.

# జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు



**జిల్లేడు చౌదరి గూడెం,సెప్టెంబర్ 29 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లేడు చౌదరి గూడెం మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో శనగల యాదమ్మ ఇందిరమ్మ ఇంటి స్లాభూ నిర్మాణ పూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ అధ్యక్షుడు భూమాగల్ల శ్రీనివాస్, ఎర్ర నర్సింలు, లింగం గౌడ్ యాదయ్య, వనంపల్లి శీను, చంద్రయ్య, పేట రాములు, రాజు, ఎర్ర భీమయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంకితభావ సేవలకు చిరస్థాయి గుర్తింపు




**రంగారెడ్డి, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు సోమవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కందుకూర్ డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ గీత, ఆమనగల్ డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున, ఇతర అధికారులు పాల్గొని శాలువాతో సత్కరించారు.కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా మాట్లాడుతూ “విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన వారు సమాజంలో చిరస్థాయిగా గుర్తింపు పొందుతారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ శ్రేయస్సు కోసం అనుభవాన్ని వినియోగించాలి” అని సూచించారు.డాక్టర్ వెంకటేశ్వరరావు చేసిన సేవలను అధికారులు ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి డెమో అధికారి శ్రీనివాస్, ఏవో షఫీ, ప్రోగ్రాం అధికారి అక్రమ్, డాక్టర్ రచన, జిల్లా అధికారి వినోద్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవానీ దేవాలయ అభివృద్ధికి రూ.5 లక్షల తోడ్పాటు అందించిన సుంకిరెడ్డి



**మాడుగుల, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాడుగుల మండలంలోని కాట్రావత్ తండాలో శ్రీ తుల్జా భవానీమాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటుగా రూ.5 లక్షల సహకారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "దేవాలయాలు మన ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలు. భవిష్యత్ తరాలకు వాటిని అందించటం మన బాధ్యత. తుల్జా భవానీ దేవాలయ అభివృద్ధికి ఎప్పుడూ నా తోడ్పాటు ఉంటుంది" అని పేర్కొన్నారు. ఇప్పటికే ఆలయ కలరింగ్ పనులకు రూ.4 లక్షలు ఖర్చుచేసినట్లు, విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మరో రూ.1 లక్ష చెక్కును ఆలయ కమిటీకి అందజేశారని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు స్పందిస్తూ "తుల్జా భవానీ ఆలయ అభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి, హామీ కంటే ఎక్కువ సహకారం అందించిన సుంకిరెడ్డి సేవలు మరువలేనివి. ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాట్రావత్ హంసి రాంలాల్, కమిటీ సభ్యులు కాట్రావత్ అమర్ సింగ్, రవీంద్ర పుజారి, పవన్, నరసింహా, దేవు, రాములు, రాజ్ కుమార్, హరి, రాజు, మంగు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ పంచాయతీకి ఎల్ఈడీ లైట్లు అందచేసిన మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలో గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే సంకల్పంతో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ముందుకొచ్చారు. మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ యాదవ్ తో కలిసి వెల్దండ గ్రామపంచాయతీకి 100 ఎల్ఈడీ విద్యుత్ లైట్లు అందజేశారు. కోట మైసమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, రూ.1లక్ష వ్యక్తిగత విరాళంగా వెచ్చించి లైట్లు పంచాయతీ కార్యదర్శి గిరికి అప్పగించారు. ఈ సందర్భంగా సిమ్ముల తిరుపతిరెడ్డి, ఎండి రషీద్, దాసరి లింగం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు వెలిచాల రాజేందర్ రావు బాసట



**కరీంనగర్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తపల్లి మండలం రానిపూర్‌కు చెందిన యువకులు వినోద్ రెడ్డి, అవినాష్ ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వస్తుండగా శివారులో కుక్క అడ్డు రావడంతో ప్రమాదానికి గురయ్యారు. స్వల్పంగా గాయపడిన వారిని అదే సమయంలో అక్కడికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు గమనించారు. ఘటన స్థలంలోనే ఆగి, అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి తన కార్యాలయ సిబ్బంది ద్వారా వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. ప్రమాద సమయంలో తనను ఆదుకున్నందుకు వెలిచాల రాజేందర్ రావుకు వినోద్ రెడ్డి, అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెంటకమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లపై సమీక్ష



**కరీంనగర్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రేకుర్తిలోని పెంటకమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు. ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించిన ఆయన, ప్రజల భద్రత, సౌకర్యాల దృష్ట్యా తగు సూచనలు చేశారు.

# 30 ఏళ్ల తరువాత అపూర్వ కలయిక

- 1995-96 10వ తరగతి కల్వకుర్తి జీజేసి పాఠశాల విద్యార్థులు
- 30 ఏళ్ల జ్ఞాపకాలు నెమరు వేసుకున్న వేళ
- అందరిలో ఒక్కడిగా రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్



**కడ్తాల్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఉన్నత పాఠశాల) 10వ తరగతి1995-96 బ్యాచ్ కు చెందిన దాదాపు 65 మంది విద్యార్థులు 29 ఏళ్ల తరువాత మైసిగండిలో కలుసుకున్నారు. ఒక్కరిని ఒక్కరు ఆప్యాయతతో పలకరించకుంటూ.. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. చదువు చెప్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. కొందరు ఉపాధ్యాయులు, కొందరు తోటి మిత్రులు మృతి చెందడం పై విచారం వ్యక్తం చేసి, వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, రెండు నిమిషాల మౌనం పాటించారు. ఆనాటి చిలిపి చేష్టలు, ఆడిపాడిన మధుర జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకున్నారు. అందరిలో ఒక్కడిగా తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ కలిసిపోయి, చిన్ననాటి మిత్రులతో సరదా కబుర్లు చెప్పుకున్నారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కొంత భావోద్వేగానికి గురయ్యారు. దాదాపు 30 ఏళ్ల క్రితం విడిపోయి, నేడు కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మనతో చదువుకున్న మిత్రులు కొందరు లేరన్న విషయం చాలా బాదేసిందన్నారు. డిగ్రీ, పీజీ, పి హెచ్ డి మిత్రుల కలయిక కన్నా, 10వ తరగతి మిత్రులు కలిస్తే కలిగే ఆనందం చెప్పలేనిదన్నారు. ఇప్పటి నుంచి ప్రతి ఏటా కలుసుకునే విధంగా చూడాలని, వీలు పడితే కుటుంబ సభ్యులతో కలవడానికి ప్రయత్నం చేద్దాం అన్నారు. విద్య కమిషన్ సభ్యులుగా నాకున్న అవకాశంతో మన మిత్రుల పిల్లల చదువు విషయంలో ఏమైనా సహాయ సహకారాలు అందించడానికి నావంతుగా సిద్ధంగా ఎప్పుడు ఉంటానన్నారు. దాదాపు ఏడాదిగా ముగ్గురు నలుగురు మిత్రులు కృషి చేసి, ఇంత మంది మిత్రులను ఒక చోటుకు చేర్చిన వారికి మాస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నన్నారు. విద్య కమిషన్ సభ్యులుగా నియమితులైన చారకొండ వెంకటేష్ ను మిత్రులు శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి, అభినందనలు చెప్పారు. వెంకటేష్ ప్రతి ఒక్కరిని శాలువాతో సత్కరించి, పేరు పేరునా పలికించారు. అనంతరం చారకొండ వెంకటేష్ చిన్ననాటి మిత్రులతో కలిసి ఆడి, పాడారు. ఈ కార్యక్రమంలో కోలుకులపల్లి యాదయ్య, రాఘవేందర్, బాలస్వామి (బాలు), బొల్లంపల్లి ఆంజనేయులు, బి.చంద్రయ్యా, బాల్ రాజ్, పి.జంగయ్య, బాలయ్య, కిరణ్, వెంకట్ రెడ్డి, కృష్ణా రెడ్డి, సుల్తాన్, గాఫార్, శ్రీను, అచ్చయ్య, దాస్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల కాంగ్రెస్ కు కాలం చెల్లింది

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.**





**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మోసపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. అబద్ధాల కాంగ్రెస్ కు తగురీతిలో బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన ఉద్ఘాటించారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఆవేధన చెందుతున్నారని చెప్పారు. అన్ని వర్గాలకు మేలు చేసిన కేసీఆర్ ను కాదనుకుని కాంగ్రెస్ పార్టీని నమ్మిన ప్రజలు తాము మోసపోయామని గ్రహించారని అన్నారు. రైతులు , కూలీలు , మహిళలు , యువత , విద్యార్థులు , ఉద్యోగులు తమకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగితే పోలీసులతో నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు యేడాదిలో భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే నిరుద్యోగులను నిలువునా వంచించారని విమర్శించారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇంటింటికి వెళ్లి గుర్తు చేయవలసిన బాధ్యత బిఆర్ఎస్ కార్యకర్తలపై ఉందన్నారు. సమర్థులైన నాయకులను , పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే వారిని స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టి గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి , దండెం రాంరెడ్డి , ఆకుల యాదగిరి , పల్లె గోపాల్ గౌడ్ , బూడిద రాంరెడ్డి , చక్రవర్తి గౌడ్ , మాజీ ఎంపిపిలు కృపేష్ , రజితారాజునాయక్ , మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేశ్ గౌడ్ , చిలుకల బుగ్గరాములు , కొత్త కిషన్ గౌడ్ , చీరాల రమేశ్ , మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య , అల్వాల్ వెంకట్ రెడ్డి , కళ్యాణ్ నాయక్ , బొక్క గౌతంరెడ్డి , ఈదమ్మల బలరాం నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సిద్దుల బతుకమ్మ వేడుకలు





**ఇబ్రహీంపట్నం , సెప్టెంబర్ 29 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మారుమోగింది. ఆదివారం తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. యాచారం మండలంలో అష్టమి కంటే ముందు రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద సైజుల్లో ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. ఇబ్రహీంపట్నం , మంచాల, యాచారం, మాల్ , కొత్తపల్లి, నందివనపర్తి నక్కర్త చౌరస్తా, మేడిపల్లి హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో అధికారులు మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు ఏర్పాట్లు చేశారు. మేడిపల్లి నక్కర్త బతుకమ్మలకు పూజలు నిర్వహించి, అనంతరం సాలు చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## హుస్నాబాద్‌లో బతుకమ్మ పండుగకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు





**హుస్నాబాద్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బతుకమ్మ పండుగ సందర్భంగా ఎల్లమ్మ చెరువుకు వచ్చే మహిళల సౌకర్యార్థం హుస్నాబాద్ పట్టణంలో ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టారు. మల్లెచెట్టు వైపు నుంచి వాహనాల రాకపోక పూర్తిగా నిషేధించబడినట్లు పోలీసులు, పురపాలక సంఘం కమిషనర్ ప్రకటించారు. వాహనదారులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద లేదా పశువుల అంగడి వద్ద తమ వాహనాలను నిలిపి, కాలినడకన మాత్రమే చెరువు వద్దకు వెళ్లాలని సూచించారు. అనభేరి నుండి ఈద్గా మీదుగా మాత్రమే వాహనాలు సింగిల్ లైన్‌లో ప్రవేశించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. రద్దీ తగ్గిన తర్వాతే పార్కింగ్ చేసిన వాహనాలను తిరిగి పట్టణంలోకి అనుమతిస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో గౌరవెల్లి-జనగాం లేదా బోడిగేపల్లి-పందిళ్ళ రూట్ ద్వారా ప్రయాణించవచ్చని అధికారులు సూచించారు. రోడ్డుపై వాహనాలను నిలిపితే ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని హెచ్చరించారు. "ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ ఏర్పాట్లకు అందరూ సహకరించి, కేటాయించిన స్థలాల్లోనే వాహనాలను పార్క్ చేయాలి. అలా చేస్తే బతుకమ్మ పండుగ సజావుగా జరుగుతుంది," అని పురపాలక కమిషనర్ మరియు ఏసీపీ విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలి

## -కలెక్టర్ :ఇలా త్రిపాఠి



**నల్లగొండ, సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు . సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోయార్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమ వారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

# సైదాపూర్‌లో కోతుల బీభత్సంతో రైతులకు నష్టాలు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తగట్టు -వెన్నంపల్లి ప్రధాన రహదారిపై వానరాలు సృష్టిస్తున్న బీభత్సం రోజురోజుకు పెరుగుతోంది. వాహనదారులను ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, పంట పొలాల్లోకి చొరబడి అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి.ఆరుగాలం కష్టపడి పండించిన వరి గింజలు, పత్తి కాయలు కోతుల దాడితో ధ్వంసమవుతున్నాయి. పొట్టపోసే ఆశతో సాగు చేసిన పంటలు నాశనమవుతుండటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఇలా కొనసాగితే జీవనాధారమే ప్రమాదంలో పడుతుంది” అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.వానరాల బీభత్సాన్ని అరికట్టేందుకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# అమ్రాబాద్‌లో వాలీబాల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**అమ్రాబాద్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస (బాలుర) హైస్కూల్ మైదానంలో సి.బి.యం. ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల్ లెవెల్ వాలీబాల్ ప్రీమియర్ లీగ్ పోటీలను ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఘనంగా ప్రారంభించారు. క్రీడా అభివృద్ధికి గ్రామ స్థాయిలో అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో మండల నాయకులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ లో దుర్గామాతకు మాజీ ఎమ్మెల్యే పూజలు



**కడ్తాల్, సెప్టెంబర్ 29 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండల కేంద్రంలో దుర్గామాత అమ్మవారికి సోమవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజజవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అయన వెంట రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, బీజేపీ మండల అధ్యక్షుడు మహేష్, మాజీ ఉప సర్పంచి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాశక్తి అమ్మవార్ల దర్శనానికి బండి సంజయ్, గంగుల కమలాకర్



**కరీంనగర్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ చైతన్యపురిలోని శ్రీ మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కలిసి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, గందె మహేష్, వాల రమణారావు, బోనాల శ్రీకాంత్, నక్క కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, ఏ.వి. రమణ, జంగిలి సాగర్, తుల బాలయ్య, తోట రాములు, ఒంటెల సత్యనారాయణ, ఐలెంధర్ యాదవ్, గూడూరు మురళి, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు నారదాసు వసంత రావు, సతినేని శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, తొంటి రాజేందర్, మిడిదొడ్డి నవీన్, మెచినేని పవన్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ రోజు జయశంకర్ నగర్ కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించిన ఆయన, నాలా మీద సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంగమేష్, ఉపాధ్యక్షుడు ఎదురునూరి శ్రీనివాస్, కోశాధికారి గోపి లింగాల, ముఖ్య సలహాదారు రాజు, గోపాల్ రెడ్డి, ఆదిమూలం అనిల్, శరణప్పతో పాటు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కున చెన్నమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**వెల్దండ, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో సోమవారం ఉదయం 95 ఏళ్ల వయస్సులో కున చెన్నమ్మ మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోగయ్య, ఇతర పార్టీ నాయకులతో కలిసి చెన్నమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.చెన్నమ్మ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చిన జోగయ్య, వారి కుటుంబానికి రూ.3000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన చూపిన మానవతా హృదయం స్థానికంగా ప్రశంసలు పొందిందిఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ జంగిలి నిరంజన్, జంగిలి యాదగిరి, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, తిరుపతయ్య, ప్రసాద్, గోరేటి భరత్, కున పాండు, కున జనార్దన్, కున కృష్ణయ్య, జంగిలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కున చెనమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 95 ఏళ్ల వయసులో కున చెనమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఆర్థిక సహాయంగా రూ.5000 అందజేసిన మట్ట వెంకటయ్య గౌడ్, చెనమ్మ కుటుంబానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి నిరంజన్, జంగిలి యాదగిరి, గోరేటి భరత్, కున పాండు, కున జనార్దన్, కున కృష్ణయ్య, కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, మట్ట భరత్, జంగిలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి



**దేవరకొండ,సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం నసర్లపల్లి వద్ద నాగార్జున సాగర్ హైవే పైన సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ప్రమాదం లో ముగ్గురు అక్కడి అక్కడే మృతి చెందారు మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి . హైదరాబాద్ నుండి దేవరకొండ కు స్వంత గ్రామానికి నలుగురు యువకులు వస్తుండగా చింతపల్లి మండలం నసర్లపల్లి వద్ద కి రాగానే ఒక్కసారిగా ఆటో పల్టీ కొట్టి ఎదురుగా వస్తున్న కారు ను ఢీకొట్టింది దీనితో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడి అక్కడే మృతి చెందారు.ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృత దేహాలను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతులు వడ్త తండాకు చెందిన వారిగా గుర్తించారు.

# క్యాంప్ కార్యాలయంలో బతుకమ్మ ఆడిన జిల్లా అధికారులు



**కరీంనగర్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దంపతులు, అదనపు కలెక్టర్ దంపతులు, మున్సిపల్ కమిషనర్ దంపతులు, క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొని బతుకమ్మ ఆడి, పూల పండుగకు శోభను చేకూర్చారు.

# గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ



**ఎలిగేడు, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని 12 గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఆడేందుకు సౌకర్యాలు కల్పించారు. తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించేలా మహిళలు తీరక్క పువ్వులను సేకరించి బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. అమావాస్య కు తొమ్మిది రోజుల ముందు అమావాస్య తర్వాత తొమ్మిది రోజులు గౌరమ్మ ఘనమైన పూజలు అందుకొని సద్దుల బతుకమ్మ రోజున గంగమ్మ ఒడికి చేరుతుంది. ఇట్టి కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

# బీఆర్ఎస్ జనగర్జన సభ అట్టర్ ప్లాప్

## ఎమ్మెల్యే వంశీకృష్ణ ఘాటుగా విమర్శలు

**అచ్చంపేట, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ జనగర్జన సభ ప్రజల నుంచి ఎలాంటి స్పందన లేకుండా పూర్తిగా విఫలమైంది. సభకు హాజరైన ప్రజల సంఖ్య తక్కువగా ఉండటంతో పార్టీ నాయకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ బీఆర్ఎస్ పార్టీపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. "రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో డిపాజిట్లు రావడం కూడా కష్టమే. అతి త్వరలో ఈ పార్టీ అడ్రస్ గల్లంతవుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.అసలైన నల్లమల పులిబిడ్డ రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీనే ఒప్పుకోవడం గమనార్హమని పేర్కొన్నారు. సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డికి జరిగిన అన్యాయం, మోసం, దగా all KTR బాధ్యత అని, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అసలైన గుంట నక్కలుగా అభివర్ణించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని, తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని మండిపడ్డారు.ఆల్మట్టి డ్యాం ఎత్తు విషయంలో ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, గత పదేళ్ల హామీల బాకీ కార్డును ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌కు 84 టీఎంసీల నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే" అని గుర్తుచేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయిందని, నియంత పాలన, అసమర్థత వల్ల నియోజకవర్గం 10 సంవత్సరాల వెనక్కి వెళ్లిందని విమర్శించారు.పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోంది అని అన్నారు. "బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్!" అని హెచ్చరించారు. అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ లేపడం ఎవరి వల్ల కాదు - ప్రజలే దాన్ని పాతాళానికి తొక్కిపెట్టారని స్పష్టం చేశారు .గత రెండు సంవత్సరాల్లో ప్రజా ప్రభుత్వంలో సుఖసంతోషాలతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టుల అమలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నర్సింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, ఓబీసీ సెల్ చైర్మన్ గిరివర్ధన్ గౌడ్, నాయకులు కొయ్యల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి పొర చికిత్స శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**తెల్కపల్లి, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెల్కపల్లి మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని సీఎల్ఆర్ కళాశాల ప్రాంగణంలో శంకర నేత్రాలయ ఎంఈఎస్యూ -హైదరాబాద్ ఆధ్వర్యంలో దాదాపు పది రోజుల పాటు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం నిర్వహించబడింది. గ్రామస్థుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని చీమర్ల జగదీశ్వర్ రెడ్డి, హేమలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారుఈ శిబిరాన్ని సోమవారం సందర్శించిన నాగర్‌కర్నూల్ జిల్లా శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, శిబిర నిర్వాహకులను అభినందించారు. "ఉచితంగా సేవలందించడం ఎంతో గొప్ప విషయం. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించాలి" అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కంటి ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని, అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్య బృందానికి, శిబిర నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహించేందుకు తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, తెల్కపల్లి మండల మరియు పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో చీమర్ల జగదీశ్వర్ రెడ్డి, హేమలత కీలక పాత్ర పోషించారు.

## అక్కన్నపేట, హుస్నాబాద్ ఎంపీపీ స్థానాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రం

**హుస్నాబాద్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో ఎస్టీ జనాభా అధికంగా ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించకపోవడం తీవ్ర అన్యాయమని గిరిజన అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 జనాభా లెక్కల ప్రకారం అక్కన్నపేట జెడ్పిటిసితో పాటు ఎంపీపీ స్థానాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఆయన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో గణనీయమైన ఎస్టీ జనాభా ఉన్నదని, అదే ప్రాతిపదికన అక్కన్నపేటను నూతన మండలంగా ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీలకు 2024 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ కల్పించినప్పటికీ, ఎస్టీలకు మాత్రం 2011 లెక్కల ప్రకారం రిజర్వేషన్ అమలు చేయడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. అక్కన్నపేట జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలతో పాటు హుస్నాబాద్ ఎంపీపీ స్థానంలో కూడా ఎస్టీలకు ఒక్క స్థానం కూడా రిజర్వేషన్ కల్పించకపోవడం బాధాకరమని, 2024 జనాభా లెక్కల ప్రకారం పరిశీలించినా ఈ ప్రాంతాల్లో ఎస్టీ రిజర్వేషన్ అవసరమని స్పష్టం చేశారు. అందువల్ల, అక్కన్నపేట, హుస్నాబాద్ ఎంపీపీ స్థానాలకు ఎస్టీ రిజర్వేషన్ కేటాయించాలని, గిరిజన అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. హరిత



**సిరిసిల్ల, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా ఎం. హరిత సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి ఆమె రాగానే అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తన ఛాంబర్‌లో అధికారిక విధులను చేపట్టిన కలెక్టర్ ఎం. హరిత, జిల్లా పరిపాలనను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కార్యాలయ సిబ్బంది కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌కు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాంరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా కలెక్టర్ ఎం. హరిత ముందుకు సాగాలని అధికారులు ఆకాంక్షించారు.

## రామగిరి ఖిల్లాకు రోప్‌వే మంజూరు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రామగిరి ఖిల్లా పర్యాటకాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రోప్‌వే ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. 2.46 కోట్ల వ్యయంతో 2.1 కిలోమీటర్ల పొడవైన రోప్‌వే నిర్మాణం చేపట్టనున్నారు. కోట పాదాల నుంచి కొండపై భాగానికి భక్తులు, పర్యాటకులు సులభంగా చేరుకోగలుగుతారు.ఈ ప్రాజెక్టు సాధనలో పెద్దపల్లి ఎంపీ వంశీ గడ్డం ప్రధాన పాత్ర పోషించారు. అదనంగా రామగిరి పరిసరాల అభివృద్ధికి 2.5 కోట్లు కేటాయించారు. 'చాలా కాలంగా సాగిన పోరాటం ఫలించింది. రోప్‌వే వల్ల సౌలభ్యం, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు పెరుగుతాయి. ఇది రామగిరి అభివృద్ధికి కొత్త అధ్యాయం" అని ఎంపీ పేర్కొన్నారు.ప్రాజెక్టు అమలుతో రామగిరి ఖిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## కరీంనగర్ గంజిలో ప్రత్యేక శివ లింగ రూపంలో ఉన్న బతుకమ్మ

## గణేష్ నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు



**కరీంనగర్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరంలోని గణేష్ నగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ పండుగను చిన్నా-పెద్దా తేడా లేకుండా కాలనీవాసులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకున్నారు. సంప్రదాయ బతుకమ్మలను పూలతో అలంకరించి, ఆడి పాడి, ఆటపాటలతో పండుగకు ప్రత్యేక శోభను చేకూర్చారు.బతుకమ్మలను సమూహాలుగా సమర్పిస్తూ, మహిళలు తమ భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ, నృత్యాలతో పండుగను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. పండుగ సందర్భంగా కాలనీలో సాంఘిక సమైక్యత, సాంస్కృతిక విలువలు ప్రతిబింబించాయి. పూల పండుగను ఘనంగా నిర్వహించిన గణేష్ నగర్ వాసులు, తెలంగాణ సంప్రదాయాన్ని మరోసారి వెలుగులోకి తీసుకువచ్చారు.

## పలుచోట్ల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్



**కమలాపూర్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, కమలాపూర్ మండల కేంద్రంతో పాటు వంగపల్లి గ్రామంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆసక్తిగా తిలకించిన ఆయన, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పండుగకు శోభను చేకూర్చారు. తెలంగాణలో బతుకమ్మ అతి పెద్ద పండుగ అని పేర్కొన్న ప్రణవ్, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ



నల్లగొండ రెడ్డి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**నల్లగొండ,సెప్టెంబర్29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండలో సోమవారం బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా నిర్వహించుకున్నారు

ఈ ఏడాది ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమ, మంగళవారాల్లో ఉండడడంతో... కొన్ని ప్రాంతాల్లో సోమవారం, మరికొన్ని చోట్ల మంగళవారం సద్దుల బతుకమ్మను నిర్వహిస్తున్నారు. నల్లగొండలో బతుకమ్మ సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి సద్దులను నైవేద్యం పెట్టి, పూజలు చేసారు. అనంతరం రాత్రి వరకూ ఆట-పాటలతో అమ్మవారిని కొలిచి, ఆనందంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## బతుకమ్మ సంబరం వైభోగం..



**కడ్తాల్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలంలో దసరా పండుగను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పట్టు వస్త్రాలు ధరించి రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దసరా పండుగ సందర్భంగా అడవిదేవులపల్లి మండలంలో బతుకమ్మ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. చివరి రోజు గ్రామ ప్రజలు ఎనలేని ఉత్సాహంతో పాల్గొని, ఎనిమిది ప్రదేశాల్లో ఎనిమిది ఉజ్జీలుగా బతుకమ్మలను సమకూర్చి, భక్తి శ్రద్ధలతో పూల పండుగను జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను గ్రామ మహిళలు సమూహాలుగా సమర్పించి, సంప్రదాయ పాటలతో, నృత్యాలతో పండుగకు ప్రత్యేక శోభను చేకూర్చారు. గ్రామ పెద్దలు, యువత, చిన్నపిల్లలు సహా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, గ్రామ సమైక్యతను ప్రతిబింబించేలా సంబరాలను ఘనంగా నిర్వహించారు.

## 52 అడుగుల దుర్గామాత విగ్రహాన్ని దర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్



**వరంగల్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో శరన్నవరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలు దుర్గామాత మండపాలను సందర్శించారు. హన్మకొండలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, 54వ డివిజన్, 4వ డివిజన్, కడిపికొండ, విష్ణుపురి, మాట్టెవాడ, ఎంజీఎం కూడలిలోని మండపాలను సందర్శించారు. ఫ్రెడ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52 అడుగుల విగ్రహ ప్రతిష్టాపనను అభినందించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన ఆయనతో పాటు యువజన నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్వాపూర్‌లో సద్దుల బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తి





**కోహెడ, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తి గారు తోటి మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఉత్సవాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక సంపదకు ప్రతీక అని, తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పూల పండుగ చివరగా సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని తెలిపారు. ప్రతి రోజూ అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించడం ఈ పండుగ ప్రత్యేకత అని, దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలతో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తారని వివరించారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా బతుకమ్మలను పేర్చి, పాటలతో, నృత్యాలతో పండుగకు శోభను చేకూర్చారు.



కరీంనగర్ లోనీ టవర్ సర్కిల్ బతుకమ్మ సంబరాలు

## వేములవాడ భీమేశ్వరాలయంలో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ సమయంలో భక్తులకు దర్శన సౌకర్యం కల్పించేందుకు భీమేశ్వరాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఆలయం, వీఐపీ రోడ్, పార్కింగ్ స్థలాలు తదితర ప్రాంతాలను సమీక్షించి అధికారులకు సూచనలు ఇచ్చారు. భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసతి సౌకర్యాలు, షెడ్లు, అభిషేకం మండపం, కళ్యాణ మండపం, క్యూలైన్లు, కౌంటర్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించి, పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేద పాఠశాల ప్రాంతాన్ని కూడా సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, ఇంజనీర్ రాజేష్, ఉప ఇంజనీర్లు రఘునందన్, మహిపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు వేగవంతం చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఆర్టీసీ బస్టాండ్లు, డిపోల ఆధునీకరణకు శ్రీకారం

-వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి,సెప్టెంబర్ 29( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ -ఆధునీకరణకు తెలంగాణ ప్రభుత్వం రూ.108 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో వనపర్తి బస్టాండు, బస్ డిపోతోపాటు పెబ్బేర్ బస్టాండు ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభమవనున్నాయి. పేవ్‌మెంట్లు, సిసి ఆవరణల ఏర్పాటుతో బస్టాండ్ల రూపు మారనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు.

## బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు దంపతులు.



**ఎలిగేడు, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తీరక్క పూలతో అలంకరణ చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులందరూ అట్టరసంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలిగేడు మండలంలోని తన స్వగ్రామమైన శివపల్లి లో తన నివాసంలో బతుకమ్మను ఎత్తుకొని వేడుకలను ప్రారంభించారు. ఆడబిడ్డలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి పావని కుమారుడు గోపికృష్ణ పాల్గొన్నారు.

## రేగొండలో నూతన బస్టాండ్‌కు శంకుస్థాపన

### యువత స్వయం ఉపాధి వైపు అడుగులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రేగొండ మండల కేంద్రంలో రూ.370 లక్షలతో నిర్మించనున్న నూతన బస్టాండ్‌కు సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూమిపూజ చేశారు. పరకాల, ములుగు, చిట్యాల, టేకుమట్లకు కేంద్ర బిందువుగా ఉన్న రేగొండలో రవాణా సౌకర్యం మెరుగుపడనుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అదే రోజు రేగొండ పోలీస్ స్టేషన్ పక్కన మునుస్వామి మైసూరు బేకరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. స్థానికంగా వ్యాపార కేంద్రాలు ప్రారంభించి, నాణ్యమైన సేవలతో ప్రజాసేవ చేయాలని, ఉపాధితో పాటు మరికొందరికి అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఉత్సవాలకు రూ.20వేల విరాళం



**మంథని, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5016 నగదు, రూ.15 వేల విలువైన ముక్కు పూడుక విరాళంగా అందించారు. సోమవారం పూజల్లో పాల్గొని సరస్వతి రూపంలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఓసీపీ-1 భద్రకాళి దేవాలయంలో కూడా పూజల్లో పాల్గొని గ్రామ శాంతి కోసం ప్రార్థించారు.
పూజలు సౌమిత్రి కృష్ణమాచార్యులు, సముద్రాల విజయ సారధి నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపరవైజర్ కొప్పుల అనిత, ఉపాధి ఏపీఓ పల్లె మంజుల, స్థానిక నాయకులు ఉడుత శంకర్, జక్కుల చందన్ కుమార్, పబ్బ వెంకటేష్, నగునూరి సతీష్, ముక్కెర మోహన్, కెక్కర్ల అరవింద్, చిలకల ఆదిత్య, బైన ఓదెలు, మైలారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని రేణుక ఎల్లమ్మ చెరువు వద్ద జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. బతుకమ్మ ఆడుతున్న మహిళలతో ఆత్మీయంగా పలుకరిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. చెరువు అలుగు పోస్తుండటంతో బారికేడ్లు ఏర్పాటు చేసి, మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక నేతలు, అధికారులతో కలిసి చెరువులో స్పీడ్ బోటులో ప్రయాణించి బతుకమ్మ ఉత్సవాలను సమీక్షించారు.

## దుర్గాదేవికి భక్తిశ్రద్ధలతో దీపారాధన



**కరీంనగర్, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ కట్టరాంపూర్ జిపి (గిద్దెపెరుమాండ్ల నగర్)లో నవరాత్రుల సందర్భంగా నగర్ యూత్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో దీపారాధన నిర్వహించారు. సోమవారం అమ్మవారు శ్రీ మహా సరస్వతి అవతారంలో దర్శనమిచ్చారు. ప్రముఖ వేద పండితుడు ఫణి శర్మ నేతృత్వంలో విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న చిన్నారులతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను అలంకరించి భక్తి శ్రద్ధలతో దీపారాధన చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కట్టె కిరణ్, బండ సంపత్, సౌడోజు అభిలాష్, గోనె అనిల్, జంగ సంపత్, జంగిలి విష్ణు, పెద్దపల్లి శ్రీనాథ్, చేతన్ క్రాంతి, గూడూరి వినోద్, తోట కుమార స్వామి, మహిళలు జ్యోతి, అంజలి, రమ్య, అనూష, స్వర్ణ, రేఖ, రేణుకాదేవి, స్వప్న, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లంపల్లిలో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు







**చిగురుమామిడి, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో బతుకమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పసుపు పూలతో గౌరమ్మను ఆరాధిస్తూ, ఆటపాటలతో ఆడబిడ్డలు ఆనందంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, పిల్లలు, మహిళలు కలిసికట్టుగా పూల పండుగను జరుపుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ, ప్రకృతిని ఆరాధించే పండుగగా ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించబడుతోంది. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ చివరగా సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. బొడ్డెమ్మను నిమజ్జనం చేయడం ద్వారా ఉత్సవాలకు ముగింపు పలుకుతారు. ఈ సందర్భంగా నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి రాకేష్ ప్రతి ఇంటి ఆడబిడ్డకు ప్రత్యేకంగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# దసరా సెలవును అక్టోబర్ 3కి మార్చాలని ఏఐటీయుసి వినతి

**రామగుండం, సెప్టెంబర్ 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో, అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున వచ్చే దసరా పండుగ సెలవును అక్టోబర్ 3కి మార్చాలని గనులు, డిపార్ట్మెంట్లు, ఓసిపి-5లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ, దసరా పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకునేందుకు అవసరమైన వనరులు అక్టోబర్ 2న నిషేధితంగా ఉండటం వల్ల ఉద్యోగులకు ఇబ్బందిగా మారిందన్నారు.మైసమ్మ పూజలతో పాటు, అమ్మవారి మొక్కు తీర్చే సమయంలో మద్యం ప్రధాన పాత్ర పోషిస్తుందని, గాంధీ జయంతి నిబంధనల కారణంగా పూజా సామగ్రి అందుబాటులో లేకపోవడం వల్ల పండుగ వైభవం తగ్గుతుందని పేర్కొన్నారు. కోల్ ఇండియాలోని ఇతర బొగ్గు సంస్థలు దసరా తేదీని మార్చినట్లు గుర్తుచేస్తూ, సింగరేణి యాజమాన్యమూ



ఉద్యోగుల ఆకాంక్షలను గౌరవించి అక్టోబర్ 3వ తేదీకి సెలవును మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం పాషా, ఎరవెల్లి రాజయ్య, గుర్రం ప్రభుదాస్, చంద తిరుపతి, నాయిని శంకర్, గొడిశల నరేశ్, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, బలుసు రవి, దొంత సాయన్న, బండి మల్లేష్, బి.సమ్మయ్య, దాసరి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, ఆర్.వెంకట స్వామి, ఎం.సత్యనారాయణ, దాసరి అనిల్, సంతోష్, బి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి: కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు."గర్భిణీ స్త్రీలు గర్భధారణ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు ప్రభుత్వ వైద్య సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలి. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్, టీకాలు 100 శాతం పూర్తవ్వాలి. ఆర్‌బీఎస్‌కే బృందాల పనితీరును పర్యవేక్షించాలి. పాఠశాలల్లో పిల్లల ఆరోగ్య స్థితిని తరచూ తనిఖీ చేసి, అవసరమైన వారికి వైద్యం అందించాలి" అని కలెక్టర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

## బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ




**జగిత్యాల, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 12 మంది అర్జీదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలి" అని ఎస్పీ ఆదేశించారు. "గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలపై స్పందనతో పాటు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని ఎస్పీ సూచించారు.

## దుర్గామాత దర్శనాలు, మైసమ్మ గుడి అభివృద్ధి పనుల పర్యవేక్షణ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**రామగుండం, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పలు ప్రాంతాల్లో దుర్గామాత దర్శనాలు చేసి, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కృష్ణనగర్‌లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో ఆయన హాజరై శ్రీ సరస్వతీ దేవి మాత పూజలో పాల్గొన్నారు. భక్తులు, మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని శరన్నవరాత్రి ఉత్సవ వాతావరణాన్ని అలంకరించారు."నవరాత్రులు భక్తి, శక్తి, సాంప్రదాయం, సాంస్కృతిక విలువలకు ప్రతీక. ఇలాంటి పూజలు సమాజంలో ఐక్యతను, సత్సంకల్పాన్ని పెంపొందిస్తాయి" అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. కృష్ణనగర్ ప్రాంత భక్తులు విశ్వాసంతో నిర్వహిస్తున్న ఉత్సవాలను ఆయన అభినందించారు.అదేరోజు ఎన్‌టీపీసీలో హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి మండపాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. "ప్రజలకు దుర్గామాత ఆశీర్వాదాలు అంది, సుఖసమృద్ధులు, ఆయురారోగ్యాలు కలగాలి" అని ఆయన ప్రార్థించారు. ఈ సందర్భంగా బసంత్‌నగర్ ఫ్లైఓవర్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న దారి మైసమ్మ గుడి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. "ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్రమైన ఈ ఆలయం చుట్టుపక్కల సౌకర్యాలను విస్తృతంగా అభివృద్ధి చేసి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తాం. భవిష్యత్తులో ఈ ప్రాంతం ఆకర్షణీయమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుకుంటుంది" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అందరీసని ఆకట్టుకున్న అమ్మవారి రూపంలో తయారు చేసుకొని తీసుకొస్తున్న బతుకమ్మ

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం





**తిమ్మాపూర్,సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తిమ్మాపూర్అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎన్నికల సందర్భంగా సోమవారం కొత్తపల్లిలో ఆశావహులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ గ్రామం నుండి బీజేపీ కి ఓట్లు సాధించిన విషయం కార్యకర్తలు మర్చిపోవద్దని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇటువంటి అభివృద్ధి పనులపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి గెలిచే దిశగా వాడుకోవాలని సూచించారు.అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలన పై ప్రజలకు వివరించాలని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య, భూంరెడ్డి,మహేందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,దిలీప్,కుంభం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సుగుణాకర్, కోతి రాజు, దేవేందర్ రెడ్డి, కాల్వ మల్లేశం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వైద్య విద్యార్థిని కి సన్మానం చేసిన బీజేపీ నాయకులు...**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి చెందిన ఇనుకొండ స్వప్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం బి బి ఎస్ సీటు సాధించిన సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి నేతృత్వం లో నాయకులు సోమవారం సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ఇతర రాష్ట్రాలలో సంచార జీవనం చేస్తూ కుటుంబాలను పోషించుకునే బేడ బుడిగె జంగం కులానికి చెందినటువంటి ఇనుకొండ రమేష్ -రాజేశ్వరి దంపతుల కూతురు మొదటి ప్రయత్నం లోనే వైద్య విద్య లో సీటు సాధించడం పై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సీటు సాధించడం లో తల్లిదండ్రుల కృషి ఉందని అందుకే ప్రతీ తల్లిదండ్రులు బిడ్డల యొక్క అభివృద్ధి విషయం లో పట్టించుకోవాలని సూచించారు.వైద్య విద్య లో సీటు సాధించడం లో తనకు వెన్నంటి ఉండి సహకరించిన తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు పాదాభివందనం చేస్తున్నట్లు స్వప్న తెలిపారు.తనకు అభినందనలు తెలిపిన గ్రామస్తులకు భవిష్యత్ లో అండగా ఉంటానని పేర్కొన్నారు.బీజేపీ నాయకులు రేగూరి సుగుణాకర్,వేల్పుల ఓదయ్య,ఎడ్ల భూంరెడ్డి, కోతి రాజు, కిన్నెర ముత్తిలింగం,ఇనుకొండ విట్టల్,కుటుంబ సభ్యులు ఇనుకొండ సంపత్, ఇనుకొండ నరేష్, రాజు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి: కలెక్టర్



**కరీంనగర్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈసీజీ, 2డి ఏకో, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. 140 మందికి పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. "రోజూ 40 నిమిషాల నడక లేదా వ్యాయామం అలవర్చుకోవాలి. సీపీఆర్‌పై అవగాహన కల్పించాలి" అని కలెక్టర్ సూచించారు.శిబిరం ఏర్పాటు చేసిన రెనె హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవోలు నవీన, సుధాకర్, వైద్యులు ఉదయ్ ఆదిత్య, రెనె హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



**కరీంనగర్, సెప్టెంబర్ 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ఎన్నికల నిబంధనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశ్విని వాకాడే, ఆర్డీవోలు, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు మొత్తం ఐదు విడతల్లో అక్టోబర్ 9 నుంచి నవంబర్ 11 వరకు జరుగనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 'నామినేషన్ నుంచి ఓట్ల లెక్కింపు వరకు అధికారుల పాత్ర కీలకం. హ్యాండ్‌బుక్‌లోని అంశాలపై అవగాహన కలిగి, పొరపాట్లకు ఆస్కారం లేకుండా విధులు నిర్వహించాలి" అని సూచించారు. శిక్షణ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు.డీఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీపీఓ జగదీష్, డిప్యూటీ సీఈవో పవన్, ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫన్, సీరియస్ ఎలిమెంట్స్‌తో రాజాసాబ్ ట్రైలర్..

## ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగే

టాలీవుడ్ దర్శకుడు మారుతి-గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ . హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తున్న ఈ మూవీలో మాళవిక మోహనన్ , ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్దికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్.కామెడీ, లవ్, రొమాన్స్, హార్రర్ లాంటి ఎలిమెంట్స్‌తో రాజాసాబ్ ఉండబోతుందన్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. మారుతి ప్రభాస్ నుంచి అభిమానులు ఆశించే అన్ని రకాల ఎంటర్‌టైన్‌మెంట్‌ను సినిమాలో చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. రాజాసాబ్ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో ప్రభాస్ ఇంట్రో సాంగ్‌ను మారుతి టీం ప్రభాస్ బర్త్ డే సందర్భంగా అక్టోబర్ 23న గ్రాండ్‌గా లాంచ్ చేయనుంది. ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

# ఆ జ్ఞాపకాలను మోయడం మానేశాను..

## అదే నిజమైన ప్రేమ అని అర్థం చేసుకున్నా.. సమంత..

టాలీవుడ్ టాప్ హీరోయిన్ సమంత గురించి చెప్పక్కర్లేదు. ఒకప్పుడు బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించిన ఆమె.. ఇప్పుడు సినిమాలు తగ్గించేసింది. ఇదిలా ఉంటే.. తాజాగా తన ఇన్ స్టోలో షేర్ చేసిన పోస్ట్ తెగ వైరలవుతుంది. అందులో తనకు నిజమైన ప్రేమ గురించి ఎవరూ చెప్పలేదని తెలిపారు.ముప్పై ఏళ్లలో మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుందని అన్నారు. 20-30 ఏళ్ల మధ్య ఆలోచనల గురించి తన పోస్టులో రాసుకొచ్చారు. "నేను , నా మేకప్ ఆర్టిస్ట్ తాజాగా ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. ఆ చర్చ నన్ను ఆలోచింపజేసింది. ముప్పై ఏళ్ల తర్వాత మీరు ప్రపంచాన్ని చూసే తీరు మారుతుంది.""మీ అందం, అన్నింట్లోనూ మార్పు వస్తుంది. అందుకే జీవితాన్ని ఆస్వాదించాలంటే ఇరవైలలోనూ ఏదైనా చేయాలి. లేదంటే మీకు ప్రతి దానికి సమయం మించిపోయినట్లు అనిపిస్తుంది. 20 ఏళ్ల వయసులో నేను గుర్తింపు కోసం ఆరాటపడ్డాను. ఆ మసంయలో నేను ఎంత కోల్పోయానో ఎవరికీ తెలియదు."'నిజమైన ప్రేమ మనలోనే ఉంటుందని.. అది బయట నుంచి రాదనే విషయాన్ని ఎవరూ చెప్పలేదు. మనల్ని మనం ప్రేమించుకోవడమే నిజమై ప్రేమ అని తర్వాత అర్థం చేసుకున్నాను. ఇప్పుడు నేను ముప్పై ఉన్నాను. నా ఆలోచనా విధానాన్ని మార్చుకున్నాను.నేను గతంలో చేసిన తప్పుల తాలూకు జ్ఞాపకాలను మోయడం మానేశను. అన్నిటి వెంట పరుగులు పెట్టడం ఆపేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలనే ఉండాలని కోరుకుంటున్నాను. పరుగులు తీయడం ఆపేసి జీవితాన్ని ఆస్వాదించాలని ఆశిస్తున్నాను. అప్పుడే మీరు స్వేచ్ఛగా జీవించగలరు' అంటూ తన పోస్టులో రాసుకొచ్చింది.





# క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.

# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హయతి



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.